RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 69 | మార్చి 29 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 69 | March 29 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


కాళేశ్వరం వైఫల్యానికి బీఆర్ఎస్సే కారణం.. కేంద్ర మంత్రి బండి సంజయ్ 2

## మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటే..
# ప్రజలే బుద్ధి చెబుతారు

### సీఎం రేవంత్‌రెడ్డి.. ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



హైదరాబాద్ జన సంఘర్షణ
రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును అడ్డుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. సుమారు 8 ఎకరాల్లో 700 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాంతాన్ని 'దక్షిణ కాశీ'గా తీర్చిదిద్దుతామని, 1400 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మించడం దేవుడు తమకు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లోనే నాగరికత విరాజిల్లుతుందని, అయితే మానవ తప్పిదాల వల్లే మూసీ కాలుష్యమయమైందని ఆయన ఆవేదన వ్యక్తం

➢ మిగతా 2వ పేజిలో..

## అధికార, ప్రతిపక్షాల మధ్య
# తీవ్ర వాగ్వాదం

- నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలేవీ..? హరీశ్‌రావు
- మండిపడ్డ శ్రీధర్ బాబు, సీతక్క



హైదరాబాద్ జన సంఘర్షణ
తెలంగాణ అసెంబ్లీలో అక్రమ మైనింగ్ అంశం అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయి వాగ్వాదానికి దారితీసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ క్రషర్ల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించారని, ఎలాంటి అనుమతులు లేకుండానే నగరం నడిబొడ్డున కార్యకలాపాలు సాగిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. "కంచె చేను మేసినట్లుగా" రక్షకులే భక్షకులుగా మారుతున్నారని విమర్శిస్తూ, రాష్ట్ర ఖజానాకు కోట్ల రూపాయల గండి పడుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే మైనింగ్ శాఖ షోకాజ్ నోటీసులు ఇచ్చినా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లేఖలు రాసినా చర్యలు తీసుకోవడం

➢ మిగతా 2వ పేజిలో..

## మళ్లీ ఊహించని
# ధరకు బంగారం

**ఒక్క రోజే 2500 పై చిలుకు పెరుగుదల**



ముంబాయి జన సంఘర్షణ
పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు దేశీయంగానూ బంగారం, వెండి ధరలు ఊహించని రీతిలో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత రెండు రోజులుగా స్వల్ప మార్పులకే పరిమితమైన పసిడి ధరలు, శనివారం ఒక్కసారిగా భారీగా పెరిగి కొనుగోలుదారులను విస్మయానికి గురిచేశాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం

➢ మిగతా 2వ పేజిలో..

## ఈ ఏడాది చివరి నాటికి ఉడాన్ యాత్రి కేఫేలు

### వెల్లడించిన విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు



న్యూఢిల్లీ జన సంఘర్షణ
ఈ ఏడాది చివరి నాటికి దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో 'ఉడాన్ యాత్రి కేఫేలను' అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం 13 విమానాశ్రయాల్లో కొనసాగుతున్న ఈ సేవలను విస్తరిస్తూ, ఆదివారం రాజ్‌కోట్ వేదికగా మరో 11 విమానాశ్రయాల్లో ఈ కేఫేలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు రాజ్‌కోట్, చండీగఢ్, ఇండోర్, జమ్మూ, పాట్నా, అమృత్‌సర్, వారణాసి, గ్వాలియర్ వంటి ప్రముఖ నగరాల ఎయిర్‌పోర్టుల్లో త్వరలో ఇవి అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం

➢ మిగతా 2వ పేజిలో..

# ఇరాన్‌పై దాడులను ముందే ముగిస్తాం

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో



న్యూఢిల్లీ జన సంఘర్షణ
ఇరాన్‌పై కొనసాగుతున్న సైనిక చర్యలు ఆశించిన దానికంటే ముందే ముగింపు దశకు చేరుకుంటాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ-7 దేశాల ప్రతినిధుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మరో రెండు మూడు వారాల్లోనే ఇరాన్‌పై దాడులు పూర్తవుతాయని, తద్వారా టెహ్రాన్ సైనిక సామర్థ్యం పూర్తిగా బలహీనపడుతుందని విశ్లేషించారు. ముఖ్యంగా ఇరాన్ భూభాగంలోకి ప్రవేశించి భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుంటామని ఆయన స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధి గుండా సాగే అంతర్జాతీయ చమురు రవాణాపై ఇరాన్ విధిస్తున్న అక్రమ సుంకాలను అడ్డుకోవడమే తమ ప్రధాన ఉద్దేశమని, దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రుబియో వివరించారు. యుద్ధాన్ని ముగించే విషయంపై చర్చలకు ఇరాన్ పాలకవర్గం సంకేతాలు పంపినప్పటికీ, అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై ఆ దేశం ఇంకా స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడించలేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో

➢ మిగతా 2వ పేజిలో..

# ఇక ప్రభుత్వం పరిధిలోకి మెట్రో

### అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జన సంఘర్షణ
హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో, ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారనుంది. మెట్రో విస్తరణ పనుల్లో ఎదురవుతున్న సాంకేతిక, చట్టపరమైన అడ్డంకులను తొలగించి, ఫేజ్-2 పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. ఈ నెల 31 నుంచి మెట్రో కార్యకలాపాలను ప్రభుత్వమే నిర్వహించనుండగా, ఇందుకోసం ఎల్ అండ్ టీ సంస్థకు ఉన్న సుమారు రూ. 13 వేల కోట్ల రుణంతో పాటు రూ. 2 వేల కోట్ల ఈక్విటీ వాటాను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మెట్రోను నగరం నలుమూలలా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఇప్పటికే సుమారు 162 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు సీఎం వివరించారు. అయితే, ఈ తీర్మానం ఆమోదం పొందిన తీరుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మెట్రో స్వాధీన తీర్మానంపై సభలో సరైన చర్చ జరగలేదని, ఇది ఏకగ్రీవం కాదని, కేవలం ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయమని బీఆర్ఎస్

➢ మిగతా 2వ పేజిలో..

## మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటే..

# ప్రజలే బుద్ధి చెబుతారు

**మొదటిపేజీ తరువాయి..** చేశారు. గతంలో అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ మూసీ ప్రక్షాళన సాధ్యం కాలేదని, ఇప్పుడు ఆ బాధ్యతను ఒక 'శివదీక్ష'లా స్వీకరించి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఓట్ల కోసం కాకుండా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలన్న చిత్తశుద్ధితోనే ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికార, ప్రతిపక్షాల మధ్యతీవ్ర వాగ్వాదం

**మొదటిపేజీ తరువాయి..** లేదని ఆక్షేపించారు. ఈ వ్యవహారంపై హౌస్ కమిటీని వేయాలని లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిష్పక్షపాత విచారణ కోసం పొంగులేటి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీష్ రావు పట్టుబట్టారు. హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తీవ్రంగా మండిపడ్డారు. మంత్రి పొంగులేటిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదని, సదరు కంపెనీలో ఆయన డైరెక్టర్ గానీ, చైర్మన్ గానీ కాదని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు వ్యాపారాలు ఉండటం తప్పు కాదని, ఒకవేళ కంపెనీ నిబంధనలు ఉల్లంఘిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. కేసీఆర్ హయాంలో జరిగిన మైనింగ్ అక్రమాలపై కూడా విచారణ జరిపించాలని మంత్రి సీతక్క డిమాండ్ చేయగా, ఇసుక మాఫియాపై గతంలో ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని మంత్రి వివేక్ ప్రశ్నించారు. చర్చ సందర్భంగా హరీష్ రావు తన వ్యాఖ్యలు తప్పని నిరూపిస్తే ఉరిశిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. సభలో గందరగోళం నెలకొనడంతో ప్యానెల్ స్పీకర్ హరీష్ రావు మైక్ కట్ చేయగా, బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగడంతో అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# ఇరాన్‌పై దాడులను ముందే ముగిస్తాం

**మొదటిపేజీ తరువాయి..** అమెరికా బలగాల మోహరింపు భారీగా పెరిగినప్పటికీ, అది కేవలం అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికేనని, పరిస్థితులు విషమిస్తే తప్ప నేరుగా భూతల దాడులకు దిగే ఉద్దేశం తమకు లేదని మార్కో రుబియో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మళ్లీ ఊహించని ధరకు బంగారం

**మొదటిపేజీ తరువాయి..** ధర ఏకంగా రూ.2,510 మేర పెరిగి రూ.1,48,090 వద్ద ముగిసింది. అదేవిధంగా, 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,300 మేర భారమై రూ.1,35,750కి చేరింది. వెండి ధర కూడా ఇదే బాటలో పయనిస్తూ కిలోకు రూ.5,000 ఎగబాకి ఏకంగా రూ.2.5 లక్షల మార్కును తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ పసిడి ధర 4,492 డాలర్ల వద్ద, వెండి 69 డాలర్ల వద్ద కొనసాగుతుండటమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిరత దృష్ట్యా పెట్టుబడిదారులు సురక్షితమైన మార్గంగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో ఈ అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

## ఈ ఏడాది చివరి నాటికి ఉడాన్ యాత్రి కేఫేలు

**మొదటిపేజీ తరువాయి..** 50 విమానాశ్రయాల్లో ఉచిత వైఫై సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 10 చోట్ల కిడ్స్ జోన్‌లు, మరో 16 చోట్ల రీడింగ్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా 11 విమానాశ్రయాల్లో ప్రాంతీయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని, ఉడాన్ 2.0 పథకం ద్వారా ప్రధాన విమానాశ్రయాలను చిన్న నగరాలతో అనుసంధానం చేస్తూ విమాన ప్రయాణాన్ని సామాన్యులకు మరింత చేరువ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఇక ప్రభుత్వం పరిధిలోకి మెట్రో

**మొదటిపేజీ తరువాయి..** ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. నష్టాల కారణంగా మెట్రో నిర్వహణ నుండి తప్పుకుంటామని ఎల్ అండ్ టీ గత కొంతకాలంగా చెబుతోందని ఆయన గుర్తుచేశారు. కాగా, ప్రభుత్వం నేరుగా మెట్రో బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి ప్రజా రవాణా వ్యవస్థ కలిగిన నగరంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

- అవినీతిని పట్టుకోవడంలో సింఎం రేవంత్ విఫలం
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,మార్చి 28 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు.

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు

## ఎక్కడిక్కడే పోలీసుల అరెస్ట్

**హైదరాబాద్, మార్చి28 :** చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## బస్సును ఢీకొన్న కంటెయినర్

**ఖమ్మం, మార్చి28 :** వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భద్రాచలం వెళ్తున్న ఖమ్మం బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

# అమరావతి ఐదుకోట్ల ఆంధ్రుల గౌరవ ప్రతీక

### అసెంబ్లీ తీర్మానం చేయండం గర్వకారణం

### మంతరి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటన

**అమరావతి, మార్చి28 :** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో చరిత్రాత్మక తీర్మానం చేయడం పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, అమరావతిని శాశ్వత రాజధానిగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఇవాల్టి తీర్మానం ద్వారా రాజధాని నిర్మాణానికి ఉన్న అన్ని న్యాయపరమైన, పరిపాలనాపరమైన అడ్డంకులు తొలగిపోతాయని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత ప్రక్రియ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజధాని కోసం భూములిచ్చిన అమరావతి రైతుల పోరాటం, వారి త్యాగం వృథాగా పోదని ఈ తీర్మానం నిరూపించిందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం, అభివృద్ధిని ఇక్కడి నుంచే పరుగులు పెట్టిస్తామని, కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐటీ హబ్‌లు, పారిశ్రామికాభివృద్ధి ద్వారా అమరావతిని ప్రపంచపటంలో నిలుపుతామన్నారు. రాజధానిపై స్పష్టత రావడంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారబోతోందని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ధైర్యంగా ముందుకొచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## భూములు లాక్కుంటే చూస్తూ కూర్చోవాల: సబిత

**హైదరాబాద్, మార్చి28 :** ప్రజలకు నష్టం జరిగితే.. ఆరు నూరైనా అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారని, ఆయన మాటలకు భయపడేది లేదని చెప్పారు. రెండేళ్లు ఆగితే ప్రజలే కాంగ్రెస్‌ను బహిష్కరిస్తారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో 10 వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూడు వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూములు లాక్కుంటుంటే మేం చూస్తూ కూర్చోవాలా? ప్రజల కోసం కోర్టులకే కాదు.. ఎంత దూరమైనా వెళ్తాం అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

**సంగారెడ్డి,మార్చి28 :**
సంగారెడ్డి జిల్లా కంది మండలం జులకల్‌లో శనివారం దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలకు విషమిచ్చిన తల్లి.. తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతులను మమత (28), కుమారుడు మణికంఠ (5), కుమార్తె ప్రళయ (4) గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జనవరిలో రోడ్డు ప్రమాదంలో మమత భర్త మృతి చెందాడు. భర్త చనిపోయడాని మనస్తాపానికి గురైన మమత పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు జులకల్ చేరుకొని వివారాలు సేకరిస్తున్నారు.

## అమరావతి తీర్మనాం హర్షణీయం

### 11 స ఈట్లు ఇచ్చినా జగన్‌కు బుద్ధి రాలే

### మాజీమంత్రి దేవినేని ఉమ విమర్శలు

**అమరావతి, మార్చి28 :** అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేయటం చారిత్రాత్మక నిర్ణయమని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షను నేరవేర్చిందని పేర్కొన్నారు. అసెంబ్లీకి గైర్హాజరుతో అమరావతిపై వైసీపీ కుట్రకోణం బయటపడిందని అన్నారు. శనివారం దేవినేని ఉమా మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారం వ్యామోహం తప్ప వైసీపీకి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. ఐదేళ్లు కుట్రలు, కుతంత్రాలతో ప్రజారాజధానిపై విషం చిమ్మారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా జ్ఞానోదయం కాని వైసీపీకి రాజకీయపార్టీగా ఉండే అర్హత లేదు. పార్టీ పెట్టిన 9నెలలో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఎన్నో ఆటుపోటులను తట్టుకుంటూ 44 ఏళ్లుగా నిలబడ్డ చరిత్ర టీడీపీది' అని అన్నారు.

కాగా, రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పంపింది. కేంద్ర హోం శాఖ మంత్రి, రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానాన్ని పంపించారు.

## ఫుట్‌బాట్ క్రీడాకారిణి పట్ల అసభ్య ప్రవర్థన

### పోలీసుల కేసు నమోదు

**హైదరాబాద్, మార్చి28 :** జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్న క్రీడాకారిణితో కొందరు వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించారు. కుక్క విషయంలో మొదలైన గోడవ చివరకు క్రీడాకారిణి కుటుంబానికి ప్రాణభయంగా మారింది. కొందరు మందుబాబులతో క్రీడాకారిణికి కుక్క విషయంలో గొడవ జరిగింది. దీంతో వారు ఆమెను వేధించడం ప్రారంభించారు. హయత్ నగర్ పరిధిలో నివసిస్తున్న ఆమె ఇంటిపై దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి క్రీడాకారిణి, ఆమె చెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించారు. రోజూ వారి ఫోటోలు తీసి వేధిస్తున్నారు. మందుబాబుల దాడిలో గాయపడిన క్రీడాకారిణి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో హయత్‌నగర్ పోలీసులు నిందితులపై పోక్సో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిచారు.

## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

### మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి28 :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గ్దదె దించుతానని హెచ్చరిక చేశారు.

# కోటగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్

బోధన్ మార్చి 28 జన సంఘర్షణ
బోధన్ సబ్ కలెక్టర్ కోటగిరి మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి, కళాశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 145గా ఉన్నట్లు పరిశీలించారు. అందులో మెకానికల్ శాఖలో 31 మంది, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ శాఖలో 114 మంది విద్యార్థులు ఉన్నారు. సంస్థ మొత్తం మంజూరు చేసిన సీట్ల సంఖ్య 360, అందులో మెకానికల్, ఎలక్ట్రికల్ శాఖలకు తలో 180 సీట్లు ఉన్నట్లు గమనించారు. ప్రవేశాల సంఖ్య గణనీయంగా తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్ శాఖపై విద్యార్థుల్లో ఆసక్తి తగ్గడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది, ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ శాఖలో ప్రవేశాలు తులనాత్మకంగా మెరుగ్గా ఉన్నట్లు గమనించారు. కళాశాలలో మొత్తం సిబ్బంది సంఖ్య 15, ఇందులో లెక్చరర్లు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు ఉన్నారు. ప్రవేశాల పెంపు కోసం అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, పాంప్లెట్లు పంపిణీ చేయడం, పాఠశాలల సందర్శనలు చేపట్టడం ద్వారా అడ్మిషన్లు ఆకర్షించాలని ఆదేశాలు జారీచేశారు. ఈ చర్యలను మరింత విస్తృతంగా, తీవ్రంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని సూచించబడింది. ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, డిఈఓ లు, డిఐసి అధికారుల భాగస్వామ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తక్కువ ప్రవేశాలకు మరో ప్రధాన కారణంగా హాస్టల్ సౌకర్యం అమల్లో లేకపోవడం గుర్తించబడింది. హాస్టల్ భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రస్తుతం అది విద్యార్థుల ఆధ్వర్యంలో మెస్‌గా ఉపయోగించబడుతోంది. నెలకు సుమారు రూ.3,000 ఖర్చు విద్యార్థులకు ఎక్కువగా అనిపించడం వల్ల హాస్టల్ వినియోగం తగ్గిపోయింది. ఫలితంగా హాస్టల్ ఎక్కువగా వినియోగంలో లేకుండా పోయింది. హాస్టల్‌ను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావడానికి కమిషనర్ స్థాయిలో చర్చలు కొనసాగుతున్నట్లు తెలియజేయబడింది. సంస్థలో ప్రస్తుతం 5 తరగతి గదులు, 9 ప్రయోగశాలలు ఉన్నాయి. విద్యా సంవత్సరాల వారీగా ఉత్తీర్ణత, ప్లేస్‌మెంట్ వివరాలు సమర్పించారు. డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు బి టేక్, ఉన్నత విద్యలో ప్రవేశం పొందేందుకు ఆసక్తి చూపుతున్నట్లు కూడా గమనించగలరు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు వివిధ రంగాలలో లభించే ఉద్యోగావకాశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు.




# హనుమాన్ జయంతి పండుగ నేపథ్యంలో నిబంధనలు పాటించాలి

❑ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి




నిజామాబాద్ : మార్చి 28 జన సంఘర్షణ
రాబోయే హనుమాన్ జయంతి పండుగ దృష్ట్యా ఎలాంటి చట్టవిరుద్ధ సంఘటనలు జరగకుండా నివారించడానికి, చట్టవిరుద్ధంగా గుమిగూడటాన్ని నిరోధించే నిషేధాజ్ఞలను జారీ చేయడం అవసరమని భావించడమైనది. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు భాగంగా నిజాంబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరిస్థితిని జాగ్రత్తగా సమీక్షించిన అనంతరం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్., అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా, బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ 163 కింద ఈ క్రింది నిషేధాజ్ఞలను జారీ చేశారు. ప్రజల యొక్క ఏదైనా చట్టబద్ధమైన సమావేశాన్ని సంబంధిత అధికారులు అధికార సంస్థ నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే నిర్వహించాలి. వివిధ వర్గాల లేదా వ్యక్తుల మధ్య మతపరమైన విద్వేషాన్ని లేదా ద్వేషాన్ని సృష్టించే అవకాశం ఉన్న లేదా చట్టానికి లేదా చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే ఏదైనా నేరానికి పాల్పడేలా చేసే ప్రసంగం, సంజ్ఞ లేదా అనుకరణ ప్రాతినిధ్యం, ప్రదర్శన లేదా చిత్రాలు, చిహ్నాలు, ఫలకాలు లేదా మరే ఇతర వస్తువునైనా వ్యాప్తి చేయడాన్ని నిషేధం గలదు. మండే స్వభావం గల పదార్థాలను లేదా హాని కలిగించగల ఇతర పదార్థాలను తీసుకువెళ్లడాన్ని నిషేధించండం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో మద్యం, కల్లు లేదా మరే ఇతర రూపంలోనైనా ఆల్కహాల్ , మత్తు పదార్థాల వినియోగాన్ని నిషేధం. బహిరంగ ప్రదేశంలో నిషేధిత వస్తువులను తీసుకువెళ్లడాన్ని నిషేధించండి. కమిషనరేట్ పరిధిలోని అన్ని బహిరంగ ప్రదేశాలలో టపాకాయలు కాల్చడాన్ని నిషేధం. ఊరేగింపులతో సహా బహిరంగ సమావేశాల ప్రదేశంలో, డీజేలతో (హై వాల్యూమ్ సౌండ్ మిక్సర్లు) సహా అధిక శబ్దం వెలువరించేవి నిషేధం. శబ్దం చేయడానికి బైక్ ర్యాలీలు, ఆల్టర్నేషన్ సైలెన్సర్‌తో బైక్ రైడ్‌లను నిషేధం గలదు. ఇతర వర్గాలను కించపరిచే విధంగా ప్రదర్శించడానికి ఫ్లెక్సీ, బ్యానర్‌ల వాడకాన్ని నిషేధించారు. సాధారణ ప్రజల భద్రతాపరమైన ఆందోళనల దృష్ట్యా, జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాలలో డ్రోన్ల వాడకాన్ని నిషేధంకలదు. ఈ ఉత్తర్వు అమలు నుండి కింది వాటికి మినహాయింపు ఉంది. విధిలో ఉన్న పోలీస్ అధికారి. విధుల్లో ఉన్న మిలిటరీ / పారా మిలిటరీ సిబ్బంది. విధుల్లో ఉన్న హోం గార్డులు. పై ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్ట ప్రకారం విచారణకు బాధ్యత వహిస్తారని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఈ ఉత్తర్వులు 31 మార్చి నుండి ఏప్రిల్ 04 వరకు అమలులో ఉంటాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా స్టేషన్ హౌస్ ఆఫీసర్లందరూ తమ తమ అధికార పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసి, తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇందుమూలంగా అందరికి ఆదేశించడమైనది. ఈ ఉత్తర్వును ఉల్లంఘించే ఏ సంస్థ లేదా వ్యక్తి అయినా సెక్షన్ 223 బి.ఎన్.ఎస్, వర్తించే ఇతర చట్టాలు చట్టపరమైన నిబంధనల ప్రకారం శిక్షార్హులు అవుతారు. నిజామాబాద్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పై ఉత్తర్వుల ఉల్లంఘన చట్టం, విధానం ప్రకారం పరిగణనలోకి తీసుకోవలని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. తెలియజేసారు.

# నిజామాబాద్ నగర పాలక సంస్థ బడ్జెట్ సమావేశం

❑ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్, మార్చి 28 ( జన సంఘర్షణ )
నిజామాబాద్ నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై కీలక సూచనలు చేశారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్‌లైట్లు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను వేగవంతం చేయాలని, ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగరస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిజామాబాద్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, బడ్జెట్‌లో ప్రతిబింబించే విధంగా ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పారదర్శకతతో పనులు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోతంగల్ నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన స్వాములు

❑ కోనేరు శశాంక్ స్వాములపై ఉన్న అభిమానంతో వారికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు

పోతంగల్ /మార్చి 28 /(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని శనివారం రోజున పోతంగల్ గ్రామం నుండి కొండగట్టు వరకు మహాపాదయాత్రగా వెళ్దామని అనుకొని ఇన్ని రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో మాలధారణలో ఉండి ఈ రోజున మహా పాదయాత్రగా బయలుదేరిన ఆంజనేయ స్వామి భక్తులు ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకుడు కోనేరు శశాంక్ స్వాములపై ఉన్న అభిమానాన్ని బట్టి వారికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వారికి మాల ధారణ స్వాములు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు.



# హోటళ్లపై సివిల్ సప్లైస్ అధికారులు మెరుపు దాడి..

బోధన్ : మార్చి 28 జన సంఘర్షణ
బోధన్ పట్టణంలోని జీ.హనుమాన్ ఎన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లైస్ బోధన్ పట్టణంలో రెండు హోటళ్ళ పై మెరుపు దాడి నిర్వహించారు. శక్కర్ నగర్‌లో దావత్ రెస్టారెంట్‌లో (2) గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు, అలాగే న్యూ ఫేమస్ హోటల్‌లో (1) సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం (3) గృహ వినియోగ గ్యాస్ చేస్తూ వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ . హనుమాన్, డిటిజిపిఓ గిర్ధవార్ నాగేశ్వర్, హైమాద్, సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు.



# బోధన్ పట్టణనికి 5 రోజుల పాటు నీటి సరఫరాలలో అంతరాయం

బోధన్: మార్చి 28 జన సంఘర్షణ
సింగూర్ జుక్కల్ సెగ్మెంట్ పరిధిలోని మిషన్ భగీరథ సింగూరు 145 ఎమ్ఎడి వాటర్ టాస్ మీటర్ ప్లాంట్ మైంటైనస్, ప్రధాన పైపులైను లీకేజీ మరమ్మతుల నిర్వహణ నిమిత్తం మోటర్స్ నిలిపివేయడం జరిగిందన్నారు. అలాగే బాన్సువాడ, జుక్కల్, బోధన్ నియోజకవర్గాలు, ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిదిలోని గ్రామాలకు బల్క్ నీటిసరఫరాలో 5 రోజులు అంతరాయం ఏర్పడింది. ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 28 నుండి ఏప్రిల్ 02 వరకు నీటి సప్లై అంతరాయం కలుగుతుందన్నారు. దీనిలో భాగంగా బోధన్ పట్టణంలో 5 రోజుల్లో ప్రతి రోజూ ఒక ట్యాంక్ ఏరియాలో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున నీటి సరఫరా కానీ ఏరియా చేతి పంపులు, మోటార్ బోర్లను వినియోగించుకోవలన్నారు.




# కామారెడ్డిలో స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్

కామారెడ్డి,మార్చ్ 28 : ( జన సంఘర్షణ )
కామారెడ్డి జిల్లా, కామారెడ్డిలో ఇందిరా గాంధీ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌ 4వ తరగతి ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. డీవైఎస్ఓ రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియలో 25 మండలాల నుంచి 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 9 రకాల పరీక్షల అనంతరం ప్రతిభ కనబరిచిన 10 మంది బాలురు, 10 మంది బాలికలు రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించారు.



# కామారెడ్డి: పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

కామారెడ్డి, మార్చ్ 28 : ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా, కామారెడ్డి జడ్పీ బాయ్స్, జీవధాన్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర శనివారం సందర్శించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రించాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరం ప్రారంభం

ఎల్లారెడ్డి, మార్చి -28(జన సంఘర్షణ )
ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని సర్పంచ్ మంజుల, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు చదువుతో పాటు సమాజ సేవను తమ బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ సమాజసేవే మాదవసేవా అని సూచించారు. సందర్భంలో లక్ష్మాపూర్ సర్పంచ్ మంజుల మేడం మాట్లాడుతూ వారి గ్రామన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్‌లో భాగంగా ఎంపిక చేసుకున్నందుకు ప్రోగ్రాం ఆఫీసర్ రాణికి, విద్యార్థినీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రాం ఆఫిసర్ రాణీ మాట్లాడుతూ ఇటువంటి ప్రత్యేక శిబిరాల ద్వారా వాలంటీర్లు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రకాంత్ టీఎస్ కేసి కోఆర్డినేటర్ శివకుమార్, అధ్యాపకులు ప్రభాకర్ రావు ,ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ జీ. రాణి, తదితర కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



జన సంఘర్షణ
ఆదివారం 29 మార్చి 2026

# నగర పాలక సంస్థ 2026-2027 సంవత్సరపు బడ్జెట్ ఆమోదం





నిజామాబాద్, మార్చి 28 (జన సంఘర్షణ )
నిజామాబాద్ నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన బడ్జెట్ ఆమోదం పొందింది. శనివారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కూరగాయల ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు. 2026-2027 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదిత బడ్జెట్ తో పాటు, 2025 - 2026 సవరించిన అంచనా బడ్జెట్ ను సమావేశంలో ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2025 ఏప్రిల్ 01 నాటికి ప్రారంభ నిల్వ రూ. 9471.33 లక్షలు, 2025-2026 సవరణ అంచనా ఆదాయం రూ. 13717.11 లక్షలు కలుపుకుని మొత్తం రూ. 23188.44 లక్షలుగా పేర్కొన్నారు. 2026-2027 సంవత్సరపు సాధారణ నిధుల అంచనా ఆదాయం రూ. 14763.60 లక్షలుగా బడ్జెట్ లో పొందుపర్చారు. ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ గ్రాంట్ల ద్వారా రూ. 9937.00 లక్షల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. అదేవిధంగా మొత్తం అంచనా వ్యయం రూ. 24700.60 లక్షలుగా బడ్జెట్ పద్దులో పేర్కొన్నారు. ప్రతిపాదిత బడ్జెట్ వివరాలను సమావేశంలో చదివి వినిపించగా, సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా తమతమ డివిజన్లలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్లు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి సానుకూలంగా స్పందించారు. ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం అని, నిజామాబాద్ నగర అభివృద్ధే ధ్యేయంగా అందరం పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేద్దామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ సూచించారు. నిజామాబాద్ నగరానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా, సానుకూలంగా స్పందించారని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులో అన్ని డివిజన్లకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా నిజామాబాద్‌లో మాస్టర్ ప్లాన్ అమలు అనివార్యంగా మారిందని అన్నారు. ఇప్పటికే ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరిగిందని, ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగకుండా ఉండేందుకు ముసాయిదా ప్లాన్ లో ఏవైనా సవరణలు చేయాల్సి ఉంటే వాటిని చేపట్టేందుకు వీలుగా కార్పొరేటర్లతో కూడా భేటీ నిర్వహించాలని సూచించారు. కాగా, ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా, వారికి జవాబుదారీగా వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. కార్పొరేటర్లు ప్రస్తావించే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ఆయా డివిజన్లలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించి, పరిష్కారం చూపేందుకు వీలుగా నెల రోజుల లోపే మేయర్ అనుమతితో నగర పాలక సంస్థ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. కార్పోరేషన్ కు ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు వీలుగా ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా పారదర్శకంగా పరిష్కరిస్తూ అర్హత కలిగిన వారికి అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సానిటేషన్ పనులు పక్కాగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా వాట్స్ యాప్ గ్రూప్ లను ఏర్పాటు చేసుకుని, సిబ్బంది పనితీరును నిశితంగా పరిశీలించాలని కమిషనర్ కు సూచించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది హాజరును ఫేషియల్ రికగ్నిషన్ విధానం ద్వారా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

❑ బిజెపి బాన్సువాడ ఇంచార్జ్ ఎన్నారై కోనేరు శశాంక్

రుద్రూర్/మార్చ్ 28/(జన సంఘర్షణ)



రుద్రూర్ ఉమ్మడి మండలాలలో వరి కోతలు ప్రారంభమైన కావున వెంటనే కాటాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రభుత్వం కాటాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు వరి పంటను వాతావరణ పరిస్థితులు బాగా లేకపోవడం వల్ల రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవడం జరుగుతుంది. దళారులు ఇదే అదునుగా భావించి రైతులను దోచుకోవడం జరుగుతుంది. అకాల వర్షాల వల్ల రైతులు పంట నష్టపోవడం జరిగింది. దీనికి తోడు ఇప్పుడు దళారులు కూడా రైతులను దోచుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులను కాపాడాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వేముల నవీన్ డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా బిజెపి నాయకులు కోనేరు శశాంక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. వెంటనే రైతు భరోసా డబ్బులు మొత్తం విడుదల చేయాలని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేని ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యేని అదేవిధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, నవీన్, ప్రకాష్ పటేల్, హరి, గజ్జు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న బస్సును ఢీకొట్టిన కారు.. ముగ్గురు మృతి



❑ మృతులు తెలంగాణ వాసులు

చిత్తూరు జిల్లా /. మార్చ్ 28/ (జన సంఘర్షణ)
చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం శేషాపురం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులు వరంగల్కు చెందిన శ్రీధర్ రావు, లక్ష్మీ, ఆద్వికగా గుర్తించారు. బెంగళూరు నుంచి తిరుమలకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# నిజామాబాద్ జిల్లా 108 అంబులెన్స్ సేవలు

❑ ప్రాణాలను కాపాడుతున్న అత్యవసర వైద్య సేవలు
❑ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్




కామారెడ్డి/మార్చ్ 28/(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తూ, ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 28 అంబులెన్స్ వాహనాలు 24 గంటలు అందుబాటులో ఉండి, ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలు అందిస్తున్నాయి. ప్రమాదాలు, గర్భిణీ స్త్రీల అత్యవసరాలు, శ్వాస సమస్యలు, గుండెపోటు (కార్డియాక్), స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ ప్రజలకు సహాయం చేస్తున్నాయి. గత ఒక సంవత్సరం కాలంలో 108 సేవల ద్వారా మొత్తం 31,977 మంది రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించబడ్డాయి. సమయానికి అంబులెన్స్ చేరుకోవడం వల్ల అనేక మంది ప్రాణాలు రక్షించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ప్రాంతంలోనూ సేవలు సమర్థవంతంగా అందుతున్నాయి మన దినపత్రిక ప్రతినిధితో ప్రోగ్రామ్ మేనేజర్ ఎన్. జనార్ధన్ మాట్లాడుతూ, "ప్రతి కాల్‌ను అత్యవసరంగా పరిగణించి, సమయానికి స్పందించడం మా ప్రధాన లక్ష్యం. టీమ్ నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందిస్తోంది" అని తెలిపారు. ఈ ఎంఈ స్వరాజ్ మాట్లాడుతూ, "108 అంబులెన్స్ సేవలు అనేవి ప్రజలకు జీవనరేఖలా మారాయి. గర్భిణీ స్త్రీల డెలివరీలు, ప్రమాద బాధితుల రక్షణ, గుండెపోటు, స్ట్రోక్ కేసుల్లో వేగవంతమైన స్పందన ద్వారా అనేక ప్రాణాలు కాపాడుతున్నాం" అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా 108 కు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాలని అధికారులు కోరారు. సమయానికి ఇచ్చే సమాచారం, సరైన మార్గదర్శకంతో అంబులెన్స్ సేవలు మరింత వేగంగా చేరుకుని ప్రాణాలను రక్షించగలవని సూచించారు. నిజామాబాద్ జిల్లా 108 సేవలు ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, నిరంతరం సేవల నాణ్యతను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగుతున్నాయి.

# కల్లూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి


❑ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనంలో బాజపా అనసూయ రెడ్డి



కల్లూర్ /మార్చ్ 28/(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనంలో భాజపా అనసూయ రెడ్డి బాల్కికర్ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నేటి యువత సనాతన ధర్మం చూపిన బాటలో నడవాలని, చిన్నతనం నుంచే పిల్లలకు ధర్మం, క్రమశిక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు. సామూహిక భజనలు, నామ సంకీర్తనల ద్వారా గ్రామంలో సాత్విక శక్తి పెరుగుతుందని, మనస్సు నిర్మలమవుతుందని వివరించారు. మాలధారణ అనేది కేవలం బాహ్య రూపం కాదని, అది ఒక నియమబద్ధమైన జీవనశైలికి నిదర్శనమని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి రక్షణలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పోషించిన పాత్రను, శ్రీరామచంద్రుని ధర్మనిరతిని ఉదాహరణలుగా చెబుతూ భక్తులలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపారు. కల్లూర్ గ్రామమంతా హరినామ స్మరణతో భక్తి పారవశ్యంలో మునిగితేలింది.

# పేకాట స్థావరంపై సిసిఎస్ టీం మెరుపు దాడి

నిజామాబాద్ :మార్చి 28జన సంఘర్షణ




నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ వలీ సార్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది శనివారం 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ నందు పేకాట స్థావరంపై రైడ్ చేసి 8గురు పేకాట రాయుళ్ళు, 7సెల్ ఫోన్, నగదు రూ.5300 స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం 6వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కి అప్పగించారు.

# వ్యభిచార గృహాలపై సిసిఎస్ టీం మెరుపు దాడి

నిజామాబాద్ మార్చి 28 జన సంఘర్షణ




నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల మేరకు సిసిఎస్, ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ వాలి ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది. నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ గాయత్రి నగర్ పరిధిలో వ్యభిచార గృహాలపై రైడ్ చేయగా మొబైల్ ఫోన్ 5, విటుడులు 2, విటురాళ్లు 2, రూ. 5690 తదుపరి చర్య నిమిత్తం 4 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కి అప్పగించారు.

# నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం...



హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 28(జనసంఘర్షణ )
తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు అన్ని జిల్లాల టీడీపీ కార్యకర్తలు నగరంలోని ప్రతి నియోజక వర్గంలో గణంగా నిర్వహించాలి. ప్రతి నియోజక వర్గంలో పార్టీ వ్యవస్థాపకులు యన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసీ నియోజకవర్గాలలో పార్టీ పతాక ఆవిష్కణలతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని టీడిపి జాతీయ కార్యదర్శి జె.దశరథ్ పార్టీనాయకులను కార్యకర్తలను అభ్యర్థించారు. ప్రతివారు తెలుగు దేశం పార్టీ స్థాపించి నేటికీ 44 సంవత్సరాలు అవుతుందని ఆవిర్భావ దినోత్సవంలో కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొనాలని జె .దశరథ్ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి అన్నారు.

## మెడికల్ బోర్డుల నిర్వహణకు టీబీజీకెఎస్ ఉద్యమం ముమ్మరం


భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకెఎస్) ఆధ్వర్యంలో మెడికల్ బోర్డుల నిర్వహణ కోసం ఉద్యమం ఉద్ధృతమవుతోంది. కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు ఏరియాలోని కొయ్యగూడెం ఓపెన్‌కాస్ట్ గని మరియు ఏరియా ఆసుపత్రి వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు వివిధ విభాగాల హెచ్‌ఓడీలకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రతి నెల కనీసం రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్య సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ఇది అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి మార్గదర్శకత్వంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శనం రంగనాథ్, ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ జబ్బర్, నబి, కేఓసీ ఇంచార్జ్ ఎండి షాకీర్, ఏరియా నాయకులు ఎల్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. సింగరేణి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. అలాగే ఈ నెల 30వ తేదీన జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## హంగర్గా గ్రామంలో కొండగట్టుకు నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన స్వాములు

పోతంగల్/ మార్చి 28 /(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని శనివారం రోజున పోతంగల్ గ్రామం నుండి కొండగట్టు వరకు మహాపాదయాత్రగా వెళ్దామని అనుకొని ఇన్ని రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో 41 వ రోజులు మండల , మాలధారణలో ఉండి ఈ రోజున మహా పాదయాత్రగా ఐదు రోజులు ముందు బయలుదేరిన ఆంజనేయ స్వామి భక్తులు ఈ సందర్భంగా మానవత్వాన్ని వారికి మాల ధారణ స్వాములు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు , గ్రామస్తులు చిన్నులు పెద్దలు, ఊరేగింపు స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదయభాస్కర్, శ్రీకాంత్, సురేష్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరం ప్రారంభం

ఎల్లారెడ్డి:మార్చ్ 28 (జనసంఘర్షణ)




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల వేసవికాల ప్రత్యేక శిబిరం మండలంలోని లక్ష్యాపూర్ గ్రామంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ మంజుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే డాక్టర్ ఈ. లక్ష్మీనారాయణ గారు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చదువుతో పాటు సమాజ సేవను తమ బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ సమాజసేవే మాదవసేవా అని సూచించారు. సందర్భంలో లక్ష్మాపూర్ సర్పంచ్ మంజుల మాట్లాడుతూ వారి గ్రామన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ లో భాగంగా ఎంపిక చేసుకున్నందుకు ప్రోగ్రాం ఆఫీసర్ రాణి కి, విద్యార్థినీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రాణీ మాట్లాడుతూ ఇటువంటి ప్రత్యేక శిబిరాల ద్వారా వాలంటీర్లు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కేసి కోఆర్డినేటర్ శివకుమార్ సా తెలుగు సీనియర్ అధ్యాపకులు ప్రభాకర్రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ జీ. రాణి, తదితర కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల 'ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ' వేడుకలు







హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 28 (జన సంఘర్షణ):

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని జర్నలిజం శాఖ విద్యార్థులచే రచించబడిన 'ప్రేమాక్షరి' కథలు, కవితలు పుస్తకాన్ని శనివారం రోజు ఎన్.టి.ఆర్. కళామందిరంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం పాత్రికేయులకు ఉండాల్సిన లక్షణాలని అభిప్రాయపడ్డారు. సామాజిక పరివర్తనలో కాలానుగుణంగా సాహిత్య సాంస్కృతిక, సంప్రదాయాలలో మార్పులు అనివార్యమని అన్నారు.జర్నలిజం శాఖ విద్యార్థుల రచనలను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాదికి పదిహేను వేల రూపాయలను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సీనియర్ సంపాదకులు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పాత్రికేయరంగంలోని ప్రతినిధులకు సామాజిక, రాజకీయ, ఆర్థికాంశాలతో పాటు సమాజంలోని కుటుంబ వ్యవస్థలపై కూడా లోతుగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆధునిక మాధ్యమాల ద్వారా సమాజం ప్రభావితమయ్యే రీతిలో సమాచారాన్ని అందజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు.అలాగే కార్యక్రమానికి ముందుగా జానపదశాఖ విద్యార్థులు ప్రదర్శించిన బోనాలు,లంబాడి నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావుతో పాటు జర్నలిజం శాఖాధిపతి ఆచార్య బిహెచ్. పద్మప్రియ, డా. వనజ, డా. షేక్ హసీనా, డా. షేక్ సమీర్, డా. వెంకటేశ్వర్లు, ప్రేమాక్షరి పుస్తక రచయితలు, సంపాదకులు కొండూరి కోటిబాబు, ఎస్.కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరులో ఘనంగా ఎడ్ల బండ్లు ట్రాక్టర్ల ప్రదర్శన



ఎల్లారెడ్డి, మార్చి -28 (జన సంఘర్షణ )

ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామంలో నల్ల పోచమ్మ పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను ఊరేగింపు నిర్వహించారు. అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లతో పాటు ట్రాక్టర్లను భాజా భజంత్రీల చప్పుళ్ల మధ్య అమ్మవార్ల ఆలయాల చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు నిర్వహించారు. అంతకు ముందు భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాకలి సాయిలు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల బి.ఎస్సీలో నూతన ఫార్మా కోర్సు ప్రారంభం

ఎల్లారెడ్డి, మార్చి -28(జన సంఘర్షణ )



ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బి.ఎస్సీలో నూతన ఫార్మా కోర్సు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ తెలిపారు. ఈ కోర్సు యొక్క ప్రత్యేకత ఏమిటంటే, విద్యార్థులు కేవలం తరగతి గది విద్యకే పరిమితం కాకుండా, ఫార్మా పరిశ్రమలలో నేరుగా అప్రెంటిస్‌షిప్ (శిక్షణ) పొందే అవకాశం ఉంటుంది. దీనివల్ల డిగ్రీ పూర్తికాగానే ఫార్మా కంపెనీలలో ప్రొడక్షన్ కెమిస్ట్, క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ వంటి ఉద్యోగాలను సులభంగా పొందవచ్చు. తెలంగాణలో విస్తరిస్తున్న ఫార్మా రంగాన్ని దృష్టిలో ఉంచుకుని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను అందించడమే ఈ కోర్సు ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ మరియు కెమిస్ట్రీ విభాగం పేర్కొన్నారు. ఆసక్తి గల లైఫ్ సైన్స్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

# తానుర్ పోలీసుల పేరుతో దోపిడీ నిందితుడు అరెస్ట్

తానుర్, మార్చ్28 (జన సంఘర్షణ)




తానూర్ పరిధిలో పోలీసులమని చెప్పుకుని ప్రజలను బెదిరించి డబ్బులు దోచుకునే ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పున్నోల్లా ప్రకాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపించారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది. ఎస్సై షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం భైంసా నుండి కొలూర్ వైపు వెళ్తున్న సమయంలో ఫిర్యాదుదారు గంగాధర్ పార్వతోల్లాను బోల్సా గ్రామం సమీపంలో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వెంటాడుతూ అడ్డగించారు. తాము పోలీసులమని చెప్పి భయపెట్టి, "చంపేస్తాం" అంటూ ప్రాణహానీ బెదిరింపులు చేసి డబ్బులు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడు తానూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా పోలీసులు పల్సర్ బైక్‌ను గుర్తించారు.ఈ క్రమంలో నిందితుడు పున్నోల్లా ప్రకాష్ (తానూర్ నివాసి) ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఆపరేషన్‌ను నిర్మల్ ఎస్పీ జనకీ శర్మిళ ఆదేశాల మేరకు ఏఎస్పీ సాయి కిరణ్ పర్యవేక్షణలో ముధోల్ సీఐ రవీందర్ నాయక్ మార్గదర్శకత్వంలో తానూర్ ఎస్సై షేక్ జుబేర్ మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పలు సూచనలు చేశారు. పోలీసుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరించడం, మోసం చేయడం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే తానూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన బాల్య సంరక్షణ-విద్యా దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )



వెంగళరావు కాలనీ 11వ, 15వ వార్డుల అంగన్వాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల్య సంరక్షణ, విద్యా దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రతి నెల నాలుగో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 11వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 15వ వార్డు కౌన్సిలర్ సోనిబాయి సుదర్శన్ కోరి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆటల ద్వారా బోధన, గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రజలకు వివరించారు.అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి, వాటి మెరుగుదలపై సూచనలు చేశారు. చిన్నారులతో కలిసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ప్రోత్సాహం అందించారు.కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన 11వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారద, సుశీల, మాధవి, ధనలక్ష్మి, ఆయా రజితతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రశిక్షణా తరగతులు

◆ **ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్**



హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మార్చి 28 (జన సంఘర్షణ): భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా మాతృ శ్రీ నగర్ వద్ద గల చైతన్య కాలేజీలో నిర్వహించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మాహాభియన్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు డా లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి ఆలె భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తరగతులు ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని, మన బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, దేశ చరిత్ర, నాయకత్వ లక్షణాలు, సమాజ సేవలో ఎలా ముందుకు సాగాలో తెలుసుకోవచ్చని, మంచి నాయకుడిగా కావాలంటే సరైన శిక్షణ కూడా అవసరమని సూచించారు, మనబీజేపీ సిద్ధాంతం ఎప్పుడూ ఒక్కటేనని, దేశమంతా ఒక్కటిగా ఉండాలి, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి, సంక్షేమం చివరి వ్యక్తి వరకు ప్రతి ఒక్కరికీ అందాలి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటమని తెలుపుతూ ఈ సిద్ధాంతాలతో దేశం లోనే అతి పెద్ద పార్టీ గా అవతరించిందని, దీనికి కారణం కార్యకర్తలు మాత్రమేనని, కార్యకర్తలు ఆధారంగా ఇక్కడ పని జరుగుతుందని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజాభివృద్ధి కోసం కృషి చేసే నిబద్ధత గల కార్యకర్తలు బిజెపి సొంతమని కొనియాడారు, మన పార్టీ స్లోగన్ ఎప్పుడూ ఒక్కటేనని నేషన్ ఫస్ట్ , పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అని, అధికారంలోకి రావడం ఎంతో మంది సీనియర్ నాయకులు, కార్యకర్తల కల అని, దాని కోసం మనమంత కలిసి ఇంకా గట్టిగా పని చేస్తే, తెలంగాణలో బిజెపి రావడం పక్కా అని, అందులో మన శేరిలింగంపల్లి కార్యకర్తల కృషి కూడా ఉండాలన్నారు, ఈరోజు రేపు జరిగే ఈ శిక్షణ తరగతులు మనం క్రమశిక్షణగా సిద్ధాంతాన్ని నేర్చుకొవాలన్నారు, మన వ్యక్తినిర్మాణం ద్వారానే జాతి నిర్మాణం, జాతీయత నిర్మాణం ,దేశ నిర్మాణం జరుగుతుందని, పార్టీ అందర్నీ ఎప్పుడో ఒకప్పుడు గుర్తిస్తూ ఉంటుంది, తప్పక గుర్తిస్తుంది ఎందుకంటే ఇది కుటుంబ పార్టీ కాదని తెలియజేస్తూ,ఈ దేశం కోసం ధర్మం కోసం సమాజ హితం కోసం మనమందరం కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి, అశోక్ కురుమ, అనిల్ గౌడ్, మాణిక్ రావు, దుర్గారావు, కృష్ణంరాజు, స్రవంతి ,పద్మ, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ అంశాలే కాదు..జర్నలిస్టులూ ప్రేమను వ్యక్తపరచొచ్చు

◆ **కాకపోతే లోతుగా అధ్యయనం చేయాలి**
◆ **ప్రేమాక్షరి పుస్తక ఆవిష్కరణలో సీనియర్**
◆ **సంపాదకులు డా.కె. శ్రీనివాస్.**

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 28 (జనసంఘర్షణ): జర్నలిస్టులు కేవలం సామాజిక, రాజకీయ అంశాలే రాయాలని ఏముందని, ప్రేమ గురించి కూడా రాయవచ్చని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు చాటి చెప్పారని సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్ అన్నారు. జర్నలిజం విద్యార్థులు రచించిన ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వర్సిటీ నాంపల్లి క్యాంపస్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు లోతుగా అధ్యయనం చేసి రాయాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్లియర్‌గా, ఎఫెక్టీవ్‌గా చెప్పడం అవసరం అన్నారు. కేవలం రాయడం ద్వారానే కాకుండా జర్నలిస్టులు మోడ్రన్ మీడియాకు తగ్గట్లుగా తమ భావాలను స్పష్టంగా చెప్పాలన్నారు. తెలుగు వర్సిటీ జర్నలిజం విద్యార్థి మిత్రులు మంచి ప్రయత్నం చేశారని, విదేశాల్లో జర్నలిజం విద్యార్థులు వీక్లీ పేపర్, రేడియో స్టేషన్లు నడుపుతారని, మీరు ఒక పుస్తకం తేవడం అభినందనీయం అని తెలిపారు. అలాగే ఇంకా ఏదైనా బ్లాగ్ లేదా వర్సిటీ ఫేస్‌బుక్ పేజీ నింపడం, వెబ్‌సైట్ నడపడం ఆలోచించాలని సూచించారు. ఒకప్పుడు ప్రేమికుల రోజు అంటే బహిష్కరణ, బలవంతపు పెళ్లిళ్లు లాంటి నేర వార్తలు కనిపించేవని, నెమ్మదిగా అటువంటి దృక్కోణం మారుతోందని తెలిపారు. సమాజంలో ప్రేమ మీద ఉండే దృక్కోణాలను విద్యార్థులు ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశారన్నారు. ప్రేమలో ఒక్కోసారి విలన్స్ ఆడవాళ్లు అన్నది ఈ పుస్తకంలో చూపారని, కానీ పేపర్లలో చూస్తుంటే మగవాళ్లే విలన్స్‌గా కనిపిస్తుంటారని తెలిపారు. ప్రేమోన్మాదులు మగవాళ్లలో ఉంటారు కానీ, ఆడవాళ్లలో ఉండరని అన్నారు. తమకు దక్కలేదనే కోపంతో ఆడపిల్లలను చంపేసే మగవాళ్లు ఉన్నారు కానీ, మగవాడు దక్కలేదని చంపే ఆడపిల్లలు లేరని తెలిపారు.

**మరో మంచిపుస్తకంలో వస్తే రూ.15వేలు : వర్సిటీ వీసీ**

సభాధ్యక్షత వహించిన తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు ఈరోజు ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని కొనియాడారు. అయితే శ్రవణం, పఠనం, ఆసనం, లేఖనం.. వంటి వాటిలో మరింత ఎదగాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు ఉపయోగపడేలా మరో మంచి పుస్తకం రాస్తే వర్సిటీ నుంచి 15 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, శాఖాధిపతి ఆచార్య బి.హెచ్ పద్మప్రియ, డీన్‌లు విజయపాల్, వనజ, జర్నలిజం అధ్యాపకులు డా.షేక్ హసీనా, డా.షేక్ సమీర్, డా.వెంకటేశ్వర్లు, డా. గోపాల్, ఇతర శాఖల అధ్యాపకులు, ప్రేమాక్షరి సంపాదకులు కొండూరి కోటిబాబు, సహ సంపాదకులు ఎస్. కల్యాణ్ దాస్, నాగుల అంజిబాబు (ఆంజనేయులు), ప్రేమాక్షరులు కె.ప్రశాంత్, వైద్య వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శ్రీనివాసు, వై.నదియా, సిరిపురం సునేహ, ఎన్.పవన్‌కుమార్, వై.శ్రీధర్; వరుణ్, రమేష్ నాయుడు, జి.శివకుమార్, వై.ప్రవీణ్, ఎన్.లవన్ కుమార్, సత్యోళ్ల ప్రభాకర్, జర్నలిజం విద్యార్థులు పసుపులేటి హరీష్, జాద అనీల్, నరేష్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు లక్ష్మణ్‌గౌడ్, సోనియా, ఇతర శాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి

◆ **రాజకీయ పార్టీలకు మీడియా సంస్థలు ఉండడం సమాజానికి చేటు**
◆ **2024 తర్వాత ఏపీలో మీడియాకు మాట్లాడే స్వేచ్ఛ వచ్చింది**
◆ **జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**
◆ **ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

విజయవాడ, మార్చి 28 (జన సంఘర్షణ) : గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛను కల్పించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గతంతో పోల్చుకుంటే మీడియాలో విలువలు వేగంగా పడిపోతున్నాయని... విలువల పునరుద్ధరణ జరిగేలా చూడాలని జర్నలిస్టులను సీఎం కోరారు. రాజకీయ పార్టీలకు సొంత మీడియా ఉండటం ప్రమాదానికి దారితీస్తోందని అన్నారు. తమది జర్నలిస్ట్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తి మేరకు కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రికి ఐజేయూ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సీనియర్ జర్నలిస్టులను సీఎం అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...“విజయవాడలో ఐజేయూ 11వ ప్లీనరీని జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పుడు ఫలితాలు కనిపిస్తున్నాయని ఐజేయూ ప్రతినిధులు చెప్పడం సంతోషంగా ఉంది. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. మీడియా విపరీత పోకడలు సమాజానికి మంచిది కాదు. అలవోకగా అబద్ధాలను చిత్రీకరిస్తున్నారు. మీడియాలో విలువలు, సిద్దాంతాలు పడిపోతున్నాయి. దీన్ని పునరుద్దరించుకోవాల్సిన అవసరం ఉంది. 2019లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్ వివేకానందరెడ్డి చనిపోతే నాపై తప్పుడు వార్తలు రాశారు. మొదట వైఎస్ వివేకా మరణాన్ని గుండెపోటుగా చిత్రీకరించారు. పోస్టు మార్టానికి ఆదేశించడంతో అసలు విషయాలు బయటపడేసరికి హత్య నెపాన్ని నాపై మోపారు. నారాసుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి సాక్షిలో తప్పుడు వార్త రాశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరగ్గకుండా నియంత్రించేలా జర్నలిస్టులు కృషి చేయాలి”అని సీఎం చంద్రబాబు అన్నారు.



**మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం**

“మాది మీడియా ఫ్రెండ్లీ ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలి. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఏమవుతుందో గత ఐదేళ్లలో చూశాం. పాజిటివ్ న్యూస్ ఇవ్వమని కోరడం లేదు. ప్రొగ్రెసివ్ న్యూస్ ఇవ్వాలని మీడియాను కోరుతున్నా. మంచిని, శాంతిని, అభివృద్ధిని ప్రమోట్ చేయాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మీడియానే ప్రపంచానికి తెలియచేయాలి. రాష్ట్రాభివృద్ధిలో మీడియా తగిన పాత్ర పోషించాలి. ఇవాళ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. వచ్చే ఐదేళ్లల్లో అమరావతిలో అద్భుతమైన అభివృద్ధిని చూస్తారు. అలాగే వివిధ రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోందని దాన్ని జర్నలిస్టులు అధ్యయనం చేసి విశ్లేషించాలి. రాష్ట్ర రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టం కంటే 2019-24 మధ్య కాలంలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగింది.

# అంగరంగ వైభవంగా కుంకుమార్చన, గణపతి హోమం, సుదర్శన హోమం..

లింగంపేట:మార్చ్ 28 (జనసంఘర్షణ)



మండల కేంద్రంలో శనివారం శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప ఆలయంలో తలదోష పరిహారము, గణపతి హోమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వీటితోపాటుగా సుదర్శన హోమం, అంకుర పూజ, దుర్గా మాత అమ్మవారికి కుంకుమార్చన పూజలు వేద పండితులు ఉన్ని కృష్ణన్ నంబూద్రి గారిచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు స్వాములు పాల్గొని తీర్థప్రదాయాలు. స్వీకరించార అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రవీందర్ గౌడ్, గురుస్వాములు ఉదయ్, రాజు, చంద్రమౌళి, శ్రీకాంత్, సిద్దా గౌడ్, నాగరాజు, సతీష్, ప్రసాద్, వినోద్ గౌడ్, వంశీ, నవీన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాషా అండ్ టీం

హైదరాబాద్,కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు, మార్చి 28 (జన సంఘర్షణ):




గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్) జన్మదిన సందర్భంగా దేశాల్ మిత్ర మండలి ఏర్పాటు చేసిన వేడుకల్లో సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ బాషా, స్థానిక విలేకరులతో కలిసి ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశాల్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజా సేవలో ముందుంటు రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవుల్లో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం దేశాల్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా వ్యక్తిగతంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బాషా, స్థానిక విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి ఆశీస్సులు, ప్రేమ, అభిమానాలు నా హృదయాన్ని ఆనందంతో నింపాయి. మీరు చూపిన ఈ అపారమైన ప్రేమ నాకు ఎంతో విలువైనది అన్నారు. అలాగే నా పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించి మరింత ప్రత్యేకంగా మార్చిన దేశాల మిత్ర మండలి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి ప్రేమ, ఆప్యాయత, సహకారం నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని, ఇలాగే మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, నా ఆనందంలో భాగమైన ప్రతి ఒక్కరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో విలేకరులు శ్యామ్ సుందర్, షబ్బీర్, క్రాంతి కుమార్, సోమి రెడ్డి, సునీల్ జ్యూమర్ తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డిపల్లి మండలంలో ఒక జింక జనారణ్యంలో గాయంతో ప్రత్యక్షం

బైరెడ్డిపల్లి మార్చి28 (జన సంఘర్షణ): బైరెడ్డిపల్లి మండలం లో శనివారం ఒక జింక గాయాలతో జనారణ్యంలోకి వచ్చినది. ఈ సంఘటన బైరెడ్డిపల్లి సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో కుప్పం ప్రధాన రహదారి పై చోటుచేసుకున్నది. దీనితో ఈ సంఘటన చూసిన ప్రజలు ఆ జింకను బైరెడ్డిపల్లి పశువైద్యశాలకు తీసుకొచ్చి పశువైద్య సిబ్బంది తో చికిత్స అందించారు. ఈ విషయం అటవీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారు ప్రజలు మానవత్వం జింక గాయాలపై స్పందించడం పట్ల అభినందించి అటవీ ప్రాంతంలో వదలివేశారు.



# కాణిపాకంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛభారత్

కాణిపాకం మార్చ్ 28 (జన సంఘర్షణ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు కాణిపాకం దేవస్థానంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం అతిథి గృహం నందు ఈ.వో పెంచల కిషోర్ దేవస్థానం చైర్మన్ మణి నాయుడు దేవస్థానం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీగా బయలుదేరి ఆలయ మాడా వీధులు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో తిరిగి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ పై, పారిశుధ్యం పై భక్తులకు, షాపుల వారికి అవగాహన తెలియజేయడం జరిగింది, తరువాత బాత్రూంలో టాయిలెట్లో పరిశుభ్రత పై పరిశీలించడం జరిగింది, అపరిశుభ్రత ఉంటే చర్యలు తీసుకోబడతాయని పారిశుద్ధ్య ఏజెన్సీ వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓలు ఎస్ వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు బాల రంగస్వామి, కోదండపాణి, శానిటారీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జనసంఘర్షణ**



ఉప్పల్ డివిజన్ లోని శ్రీరామ చంద్రస్వామి దేవాలయం పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన శ్రీరామనవమి సంద ర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమే శ్వర్ రెడ్డి హాజరై ఆ సీతారాముల కళ్యా ణం తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడని అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసం తోషాలతో ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిం చారు.మరొకసారి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జనసంఘర్షణ :**



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధల తో నిర్వహిం చబడుతు న్నాయి. రా మంతాపూర్, లక్ష్మీనారాయణ కాల నీలోని శ్రీ అభయ ఆంజనేయ స్వా మి ఆలయంలో సీతారాముల కళ్యా ణం మహోత్సవం ఘనంగా జరిగిం ది.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించారు.పరమేశ్వర్ రెడ్డి ఆలయంలో ప్రత్యక్షంగా పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి ఆలయ అధికారుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కళ్యాణం సందర్భంగా ఆలయవాతావరణం వైదిక మంత్రోచ్చరణలతో మారుమోగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణ దర్శనం కోసం తరలివచ్చారు.భక్తులను ఉద్దేశించి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ధర్మాన్ని కాపాడటానికి, ప్రజల కోసం జీవితం అర్పించిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరాముడు. ఆయన ఆచరణలో చూపిన విలువలు ప్రతి మనిషికి ఆదర్శం.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను" అని అన్నారు.మరొకసారి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కళ్యాణ కార్యక్రమం అంతటా భక్తుల సందడి నెలకొని, ఉత్సవం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పల్ లో అన్నదాన కార్యక్రమానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జనసంఘర్షణ :**



శ్రీరామనవమి సందర్భంగా ఉప్పల్ శ్రీరామకాలనీ సీతారామ స్వామి దేవాలయంలో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భక్తులను ఆశీర్వదిస్తూ, ధార్మిక సేవలో భాగంగా చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. సమాజ సేవలో ఆర్యవైశ్య సంఘం ముందుండడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిక్కుమళ్ల అంజయ్య గుప్తా, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బిక్కుమల దయానంద్ గుప్తా, అర్తం రాములు గుప్తా, బిక్కుమల అశోక్ గుప్తా, బిక్కుమల సుధాకర్ గుప్తా, బిక్కుమల జగన్నాథ్ గుప్తా, బిక్కుమల సంతోష్ గుప్తా, బిక్కుమల నవీన్ గుప్తా, బిక్కుమల రాకేష్ గుప్తా, డచ రాకేష్ గుప్తా, రాఘవేందర్ గుప్తా, పూజారి హనుమంత్, బిక్కుమల రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దతల్లి సరువుల ఊరేగింపు జాతర

**అన్నపురెడ్డిపల్లి జనసంఘర్షణ :**



అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఆదివాసి నాయ కుపోడు ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి జాతర గత ఐదు రోజులు నుండి రాజపురం గ్రామంలో ఎంతో ఉత్సా హంగా జరుగుతుంది. బియ్యం ఓడి కట్టుట, బూడిద పట్నం, పలు కార్యక్ర మాలు చేసుకుంటూ శనివారం పెద్దత ల్లి అమ్మవారి సరువుల ఊరేగింపు జాతర భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.గుండాల సరువులు గ్రామంలో ఊరేగింపుగా గ్రామంలో ప్రజలు అందరు పాల్గొని ఆలయం దగ్గర ఉన్న పందిర్లు ఎక్కించారు. ఈ కార్యక్రమంలో రాము లు, రంగ, కన్నయ్య, అర్జయ్యనాగరాజు, నరసింహారావు, బాలు, రాజా, సీతయ్య, భద్రయ్య, పకీరు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

-కార్డుదారులకు ఏప్రిల్,మే,జూన్ మాసాల రేషన్

-ఏప్రిల్ 1 నుంచి 30 వరకు పంపిణీ చేస్తాం

-ఉప్పల్-2 ఎఎస్ ఓ టి.సంధ్య

**ఉప్పల్ జనసంఘర్షణ :**

వచ్చే మూడు నెలల (ఏప్రిల్, మే, జూన్) కోటా రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేస్తామని ఉప్పల్-2 ఎఎస్ ఓ టి.సంధ్య తెలిపారు.శనివారం తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు మూడు నెలల



రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉప్పల్-2 పరిధిలో మొత్తం రేషన్ కార్డులు 2,36,693 ఉన్నాయని, వీరందరికీ బియ్యం పంపిణీ చేస్తామని వివరించారు. ఈ మేరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గోదాముల్లో బియ్యం నిల్వలు పేరుకుపోవడంతో వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆమె చెప్పారు. ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల చొప్పున ఇస్తున్ననేపథ్యంలో ఇప్పుడు మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తామని వివరించారు.

# పేదలకు ప్రభుత్వ సహాయనిధి వరం:పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జనసంఘర్షణ :**

ఉప్పల్ నియోజకవర్గంలో పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన ఆదరణగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.చిలకానగర్ డివిజన్ పరిధిలోని న్యూ రామ్నగర్ కాలనీకి చెందిన రాధా రామ్ ఆరాధ్య అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అవసరమని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకిటి ఆగం రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్ సమాచారం అందించారు.తక్షణమే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా రూ.50,000 నిధులను ఎల్.ఓ.సి రూపంలో మంజూరు చేయించి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పేదల ప్రాణాలు రక్షించడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సహాయనిధి అమూల్యమైనది. సమస్య తెలిసిన వెంటనే సహాయం అందించడం ప్రజా సేవకుని కర్తవ్యము. ఉప్పల్ నియోజకవర్గంలో ఎవరికైనా ఇలాంటి అవసరం వచ్చినప్పుడు తక్షణమే మా పరిధిలో అందుబాటులో ఉంటాం" అని అన్నారు.కుటుంబ సభ్యులకు ఊరట ముఖ్యమంత్రి సహాయంతో చికిత్స కోసం ఆర్థిక భారం తగ్గిందని, తమ కుటుంబాన్ని కాపాడినట్లే భావిస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాకారం లక్ష్మణ్, ఆకిటి ఆగం రెడ్డి,రాజేష్ ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, గణేష్ నాయక్, కంది శ్రవణ్ రెడ్డి,



బాలయ్య బాబు, కిషన్ నాయక్, విజయ్ కుమార్, గొరిగే మహేష్, రాజన్న, నాయక్,సర్ఫరాజ్, బాకారం అరుణ్,ధర్మేందర్ నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాలనీలో అంగరంగ వైభవంగా రాములవారి ఊరేగింపు

-వర్షాన్ని లెక్కచేయకుండా పాల్గొన్న భక్తులు

**ఉప్పల్ జనసంఘర్షణ :**

ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయం ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన రాములవారి కళ్యాణ మహోత్సవ అనంతరం సాయంకాలం జరిగిన అంగరంగ వైభవమైన ఊరేగింపు భక్తి సంప్రదాయం ఏకకాలంలో ప్రతిధ్వ నించేలా సాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొ న్నారు, కాలనీవాసుల్లో ఆనందోత్సాహాలను నింపింది. వర్షం కురుస్తున్నా భక్తులు ఒక్క క్షణం కూడా వెనుతి రగకుండా రాములవారి ఊరేగింపులో పాల్గొని అపారమైన భక్తిని చాటుకున్నారు.గుర్రపు బగ్గీల తోరణా లు, బ్యాండ్ బాజాలు, భక్తి పాటలు, కోలాటాల



నృత్యాలు, బాణాసంచా కాల్చడం వంటి కార్యక్రమాలు ఊరేగింపుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, ఉరుము లు-మెరుపులు, చినుకులు కురుస్తున్నా భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గకపోవడం అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ప్రభావితం చేసింది. సాయిబాబా ఆలయం నుండి ప్రారంభమైన రాముల వారి ఊరేగింపు బ్యాంక్ కాలనీ, కళ్యాణపురి, రాఘ వేంద్ర నగర్, సాయిరాం నగర్ కాలనీల మీదుగా గంటల పాటు సాగింది.ప్రతి చౌరస్తా వద్ద భక్తులు కొబ్బరికాయలు పగులగొట్టి, దీపాలు వెలిగించి, సీతారాములవారికి హారతులు ఇస్తూ స్వాగతం పలకడం ఆధ్యాత్మిక శోభను మరింత పెంచింది. ఈకార్యక్రమంలో కాలనీ సంఘం సభ్యులు, యువకులు, యువతులు, మహిళలు, చిన్నపిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాముని నామస్మరణతో నిండిన ఈ ఊరేగింపు చివరగా సాయిబాబా ఆలయం వద్ద ముగిసింది.కార్యక్రమ నిర్వహణలో ధర్మపురి కాలనీ అసోసియేషన్ సభ్యుల కృషి అందరి ప్రశంసలు అందుకుంది.

# కనుల పండుగ జనసంధోమధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ జనసంఘర్షణ :**

భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శ్రీరామనవమి పర్వదినం వేడుకలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను రాజశేఖర్ రెడ్డి,సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలో పాల్గొన్నారు, దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కళ్యాణమండపం లో జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ ఆస్కాన్ మారుతి సాగర్ మాధవి దంపతులు, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, కాలనీ ఉపాధ్యక్షుడు ముక్క దేవేందర్ అనురాధ గుప్త దంపతులు, గోవిందరావు,



మల్లికార్జున్, దంపతులు స్వామివారి కళ్యాణం పూజలు నిర్వహించారు, భక్తులు అన్నదాన కి, వస్తు ధన రూపేనా అందించిన వారు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్, కొలను మీనా సునీల్ రెడ్డి, ఆస్కాన్ మారుతి సాగర్ మాధవి, కూనభరత్ గౌడ్,టేకుల సుధాకర్ రెడ్డి, ముక్కర్ల లాలయ్య, కొలను జనార్దన్ రెడ్డి, తలారి వీరేష్ ముదిరాజ్, రవికుమార్.



దాల్ నాయుడు, ముక్క దేవేందర్ గుప్తా,మిశ్రా, సురేష్, జీవన్ రోషన్, కొండ వెంకటేష్, తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు భవ్య టీవీఎంబి, సత్యనారాయణ, కృష్ణారావు, రమేష్, రాము, మహేష్, బంటి, కాలనీలా నాయకులు ప్రజలు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రతి నీటి బిందువు విలువైనది నీటిని పొదుపుగా వాడుకోవాలి...

భూగర్భ జల శాఖ జిల్లా అధికారి నరసింహులు..

భూగర్భజన శాఖ సహకారంతో అవగాహన సదస్సు

**జనగామ జనసంఘర్షణ :**

ప్రతి నీటి బిందువు విలువైనదని,నీటిని పొదుపుగా వాడుకోవాలని భూగర్భ జల శాఖ జనగామ జిల్లా అధి కారి నరసింహులు తెలిపారు.శనివారం జనగామ జిల్లా లోని ఓబుల్ కేశపూర్ గ్రామంలో జనగామ జిల్లా భూగర్భ జల శాఖ వారి సహకారంతో జనవికాస గ్రామీ ణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి జనగామ జిల్లా భూగర్భ జల శాఖ అధికారి నర్సింహులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నీరు చాలా విలువైనదని,నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని రైతులు వర్షపు నీటిని ఫారం ఫండ్స్ మినీ పెర్కులేషన్ థాంక్స్ గల్లీ ప్లగ్ కాంటూర్ కందకాలు వీటి ధార ఉరికే నీటిని నిలిచేదాద నిలిచే



నేటిని భూగర్భంలోనికి ఇంకే విధంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు,సోక్ పిక్స్ వీటితోపాటు ప్రతి ఒక్కరు కూడా గ్రామంలో చెట్లను పెంచవలెనని చెప్పారు.చెట్లు ఉంటేనే నీరు ఉంటది నీరుంటేనే చెట్లుంటది నీరు జీవకోటికి ప్రాణాధారమన్నారు.అలాగే భూగర్భ జల శాఖ జియాలజిస్ట్ స్వాతి మాట్లాడుతూ భూమిలో లోతు నీరు పోయిన కొద్దీ నీరు కలుషితం అవుతుందని,నీటి యొక్క కాటిణ్యత పెరుగుతుంది ఈ సంవత్సరము ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా టీమును వాటర్,జెండర్ ను తీసుకోవడం జరిగిం దన్నారు.వ్యవసాయంలో ముఖ్యంగా మహిళలకు నీటితో ఎక్కువ అనుబంధం ఉంటుందని వారు నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాలకు నీటిని అందించే విధంగా మహిళలు ఆదర్శంగా నీటి పొదుపును పాటిం చాలని తెలిపారు.అలాగే సర్పంచ్ జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ ఓబుల్ కేశపూర్ గ్రామంలో ఇంటింటికి ఇంకు డు గుంత కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అలాగే భూ గర్భ జల వనరులను కాపాడుకుంటామని తెలిపారు. అలాగే జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ నీటి ప్రతిజ్ఞను ఈ కార్యక్ర మానికి హాజరైన వారిచేత చేయించారు.ఈ కార్యక్ర మంలో నీటి పొదుపు విధానాలను అవలంబిస్తున్న ఐదుగురు రైతులను భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో ఏఈఓ సౌమ్య,జిపిఓ అనూష, విలేజ్ సెక్రటరీ రేణుక, ఉపసర్పంచ్ కరుణాకర్, జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ పెసరి రాజు,జనవికాస ప్రోగ్రాం మేనేజర్ ఉన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
ఆదివారం
29 మార్చి 2026

## మడుగులపల్లి పెట్రోల్ బంకుల్లో వి.ఆర్.ఓ ఆకస్మిక తనిఖీ

**జనసంఘర్షణ మాడుగులపల్లి:**



మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో శనివారం గ్రామ పాలన అధికారి ( V R O ) పెద్దమాం శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బంకుల్లో పెట్రోల్,డీజిల్ నిల్వలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా బంకుల్లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, నిల్వ ఉన్న ఇంధనానికి, రికార్డులకు సరిపోలుతుందా లేదా అని తనిఖీ చేశారు. వినియోగదారులకు ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించవద్దని నిర్వాహకులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల దృష్ట్యా రైతులకు డీజిల్ కొరత రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉన్నతాధికారులకు నివేదిస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో పెట్రోల్,గ్యాస్ కొరత లేదు:శ్రీనివాస బాబు

**కూకట్పల్లి జనసంఘర్షణ**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, గ్యాస్ సరఫరా పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేని లేదని వసంత నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బాబు అన్నారు. శనివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం వల్ల మన రాష్ట్రంలో ఇంధన గ్యాస్ కొరత వస్తుందేమోనని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పెట్రోల్,గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికార పూర్వకంగా ప్రకటించినప్పటికీ ప్రజలు భయంతో పెట్రోల్ బంకుల వద్ద, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం ఇంధన శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రజలకు అవసరానికి సరిపడా పెట్రోల్,గ్యాస్ ను అందుబాటులో ఉంచిందన్నారు. గ్యాస్ కొరత లేనిలేదని , కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కావాలని కృత్రిమ కొరతను సృష్టించి గ్యాస్ ను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తుందన్నారు. కొందరు హోటల్ నిర్వాహకులు ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ హోటల్ బిల్లు లో గ్యాస్ సిలిండర్ ఖర్చులు అంటూ వినియోగదారుల వద్ద అదనంగా ముక్కుపిండి వసూలు చేయడం చాలా విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అంకమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్న తాటి

**మెచ్చ నాగేశ్వరరావు**





**అశ్వరావుపేట జనసంఘర్షణ:**

దమ్మపేట మండలం దురదపాడు గ్రామంలో అంకమ్మ తల్లి తిరునాళ్ళలో మహోత్సవంలో పాల్గొని అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాటి గారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ అంకమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగ ప్రసాద్ గారు,లక్ష్మణరావు, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల తదితరులు పాల్గొన్నారు.

## న్యాలకల్లో వార్డు సభ్యుల శిక్షణ ముగింపు



**ప్రజా వారధి /జహీరాబాద్ :**

న్యాలకల్ మండలంలోని మొదటి బ్యాచ్ వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇంచార్జ్ నరేష్ కుమార్ మాట్లాడుతూ..వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఆశా వర్కర్ల ఆగ్రహం

**-హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**కూకట్పల్లి జనసంఘర్షణ:**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ మండలంలో ఆశా వర్కర్లపై జరిగిన అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిత, రేవతి తెలిపారు. ప్రజల ఆరోగ్య సేవలకు అంకితభావంతో పనిచేస్తున్న ఆశా వర్కర్లను ఈ విధంగా నిర్బంధించడం అన్యాయమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు చాలా కాలంగా తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని, కానీ ప్రభుత్వం వారి సమస్యలను




పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను విడుదల చేయాలని, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించడం, పనికి తగిన గుర్తింపు ఇవ్వడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోకుండా అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య వ్యవస్థలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొంటూ, అలాంటి వారిని అణచివేయడం కంటే వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఈ సంఘటనపై ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు స్పందించి ఆశా వర్కర్లకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు.

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్**
**అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

**హనుమకొండ జనసంఘర్షణ:**

BJPకు చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారనీ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. BJPకు చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని, ఈ ఆరోపణలపై రాజకీయ రక్షణ కింద ఆయా నేతలకు BJP రక్షణ కల్పిస్తోందని ఎరాబెల్లి స్వర్ణ ఆరోపించారు. మహిళలు అంటే గౌరవం లేని పార్టీ బిజేపి దేశంలో నేతలకు మహిళలకు గౌరవం లేకుండా పోతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మహిళకు గౌరవం ఇవ్వాలని అంటారు. మహిళల సంరక్షణ గురించి మాట్లడుతుతారు. దేశంలో మహిళల మీద జరుగుతున్నా దాష్టీకాల మీద మాత్రం పెదవి విప్పరు. మహిళా మంత్రులు మౌనంగా ఉంటారు, కేంద్రం సహా బిజేపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కొందరు మంత్రుల వ్యవహారం ఆందోళన కలిగిస్తుంది. బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రరంభించినప్పుడ్డు వంద కోట్లకు పైగా హోర్డింగ్ల ప్రకటన ఖర్చు చేసారు. బిడ్డలకు కష్టం వచ్చినప్పుడు మాత్రం ఎవరు పట్టించుకోరు. గోవాలో BJP కౌన్సిలర్ కొడుకు చిన్నపాటి బాలికలను అత్యాచారానికి గురి చేసిన కేసు,మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురి చేసిన అశోక్ ఖరత్ కేసు, ఉత్తరాఖండ్ అంకితా భండారీ హత్య కేసు, ఉన్నావ్ అత్యాచార కేసు, హిమాచల్ ప్రదేశ్లో ఒక ఎమ్మెల్యే మైనర్తో అత్యాచారానికి పాల్పడిన కేసు, హర్యానా మహిళా కోచ్ను వేధింపులకు గురి చేసిన సంధీప్ సింగ్ కేసు వంటి ఉదాహరణలు ఇస్తూ, ఈ కేసుల్లో BJP రాజకీయ రక్షణ కల్పిస్తోంది. గుర్మీత్ రామ్ రహీమ్కు పరోల్ మంజూరు చేయడం, బిల్కిస్ బానో కేసులో దోషులకు క్షమాభిక్ష ఇవ్వడం వంటి ఎన్నో కేసులు ఉన్నాయి. JD(S) మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణాపై ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో అతనికి మద్దతు ఇచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ, దోషి జెఫ్రీ ఎప్స్టీన్ మధ్య ఉన్న సంబంధాలు ఈ విషయంపై పార్లమెంటులో చర్చ జరగకపోవడం విచారంకరం. ప్రధానితో సంబంధం ఉన్న మహిళల గురించి కపిల్ మిశ్రా, సుబ్రమణియన్ స్వామి చేసిన ఆరోపణలు బిజెపి ఎంపి సుబ్రమణ్య స్వామి కొంతమంది మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అక్రమ సంబంధం వల్లనే ఎంపిలుగా, మంత్రులుగా ఎదిగారని ఆరోపించారు. BJP నేత సుబ్రమణియన్ స్వామి మహిళల గురించి సీరియస్ ఆరోపణలు చేసినప్పటికీ, ప్రధాని, పాలక పార్టీ, ప్రభుత్వం ఎవరూ స్పందించడం లేదు. సీనియర్ BJP నేత సుబ్రమణియన్ స్వామి మహిళా ఎంపీల గురించి చేసిన వ్యాఖ్యలు చాలా సీరియస్. అయినా ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఏ విచారణ జరగలేదు. ప్రభుత్వం, BJP, మహిళా ఎంపీలు ఇందుకు స్పందించకపోవడం విచిత్రం ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో గత ఏడాది 1686 మహిళలపై నేరాలు జరిగాయని, ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మంత్రుల పరిస్థితి రేపిస్తులను వెనుకేసుకురావడ, విద్వేషాలు రెచ్చగొట్టెలా మతపరమైన స్టేట్మెంట్లు ఇవ్వడం బిజేపి లోని




కొందరు ప్రజాప్రతినిధులకు పరిపాటిగా మారింది. ఇలాంటి చర్యలు, విధానాలతో అధికారం చేపట్టాలని, ఉన్న అధికారాన్ని కాపడుకోవాలని బిజేపి భావిస్తుంది. లైంగిక నేరాల ఆరోపణలు ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్నా, వారిని రక్షించే ధోరణి BJPకి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం వారిని కాపాడుతున్నారని ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు..మహిళలు మరియు బాలికలపై పెరుగుతున్న నేరాలు, అలాగే కొన్ని కేసుల్లో నిందితులకు కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం రక్షణ లభిస్తున్నట్లు కనిపిస్తున్న పరిస్థితులపై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అత్యవసరంగా సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. కేంద్రంలో బిజెపి చేస్తున్న అరాచకాలను చూపిస్తూ జిల్లాలలో ప్రెస్ మీట్ పెట్టాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని జిల్లాలలో ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, బంక సరళ, సునావత్ రాధా, రాష్ట్ర జిల్లా మహిళా నాయకులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో సీసీ రోడ్డు మంజూరు

**వేలేరు జనసంఘర్షణ**

వేలేరు మండలం మల్లీ కుదుర్ల గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో గ్రామ అభివృద్ధికి మరో అడుగు మందుకు పడింది. గ్రామాల్లోని ప్రదాన వీదుల్లో రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణానికి 10లక్షల రూ పాయలు మంజూరు చేసినట్టు అధికారులు తెలిపారు. మంజూరైన రొడ్డుకు శనివారం



రోజున స్థానిక సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్,ఉపసర్పంచ్ కత్తి దయాకర్, ప్రజా ప్రతినిధులు కొబ్బరి కాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంబించారు. గ్రామానికి సీసీ రొడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోధల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోవింద సురేష్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బాల్లే వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మారుపాక రవి, భగవాన్ పైసా ప్రశాంత్, షేక్ పరీద్, కుంచాల రవి. కుంట స్వప్న. సారంపల్లి రజిని రంగు రజిత బట్టు స్వప్న. అలాగే. బట్టు ఆదమ్ బట్టు

## రామలింగమ్మ కుటుంబానికి గడ్డం పురుషోత్తం రెడ్డి పరామర్శ

**జనసంఘర్షణ మాడ్గులపల్లి:**



మాడ్గులపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య భార్య ఆవుల రామలింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. రామలింగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి సర్పంచ్ ఆర్రూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహ, నాయకులు కట్ట వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co